జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఉన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న కామేశ్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి

కందుకూరు, మీర్‌ఖాన్‌పేట్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి

రేవంత్‌కు బుద్ధి ప్రసాదించాలి

- 420 హామీలతో అధికారంలోకి..
- రైతులను మోసం చేసిన సర్కార్
- ప్రభుత్వానికి కండ్లు తెరిపించాలి
- గాంధీ విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకుల వినతి

బడంగ్‌పేట, జనవరి30: 420 హామీలను నెరవేర్చని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని బీఆర్ఎస్ నాయకులు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి, చిత్ర పటానికి గురువారం వినతి పత్రాలు అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజక వర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటాలకు, విగ్ర హాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. బడంగ్ పేట ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు కట్టపై ఉన్న గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి ఆధ్వ ర్యంలో, మహేశ్వరంలో రాజు నాయక్, తుక్కుగూడలో లక్ష్మయ్య ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి సందర్భంగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అసమర్థ కాంగ్రెస్ పార్టీకి కళ్లు తెరిపించే విధంగా గాంధీజీ జ్ఞానోదయం చేయించాలన్నారు. అబద్ధపు హామీ లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గున పాఠం చెప్పాలన్నారు. రైతులను, ప్రజలను మోసం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 420 హామీలు ఇచ్చి జన వరి 30 నాటికి 420 రోజులవుతుందన్నారు. రైతులకు రూ.15వేలు ఇస్తామని రూ.12వేలు ఇచ్చారన్నారు. విత్త నాల కోసం రైతులు క్యూలో నిలబడవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మంది రైతులు మరణించారని అన్నారు. నేతన్నలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. మహిళలకు ప్రతి నెల ఇస్తామన్న రూ. 2500లతో పాటు తులం బంగారం ఏమైందన్నారు. వితంతులకు నాలుగు వేలు పింఛన్లు ఇస్తామని మోసం చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తీగల విక్రంరెడ్డి, సూర్ణ గంటి అర్జున్, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, ఏనుగు రాంరెడ్డి, భూపాల్ రెడ్డి, విజయ లక్ష్మి, జలాల్పూర్ సునీత బాల్ రాజ్, రాజేందర్ రెడ్డి, బీరప్ప, భరత్, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

బడంగ్‌పేటలో మహాత్మాగాంధీ చిత్ర పటానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి

మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న పెండ్యాల నగేశ్, మురుకుంట్ల అరవిందశర్మ

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి..

కందుకూరు: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ దేవ రశెట్టి చంద్రశేఖర్ కోరారు. అధికారంలోకి వచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని గద్దెనెక్కి ఇప్ప టికీ పథకాలను అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ గురు వారం బీఆర్ఎస్ నాయకులు మీర్‌ఖాన్‌పేట్, దాసర్లపల్లి, బేగంపేట్, గ్రామాల్లో గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగా పురం లక్ష్మీనర్సింహారెడ్డి, కాకి దశరథ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, డైరెక్టర్ పొట్టి ఆనంద్,యూత్ అధ్యక్షుడు తాల్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, సురుసాని సుదర్శన్‌రెడ్డి, బర్కం వెంకటేశ్,మాజీ ఎంపీటీ సీలు కాకి రాములు, సత్తయ్య, తిరుపతి, మాజీ డైరెక్టరు సామ ప్రకాశ్‌రెడ్డి, ఆనేగౌని దామోదర్‌గౌడ్, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు బ్రాహ్మణపల్లి జ్యోతి చంద్రశే ఖర్ గుప్తా, గోవర్ధన్, గుయ్యని సామయ్య, గీతేశ్వరి గణేశ్, లింగం ముదిరాజ్,శ్రీనివాస్ గౌడ్,రవీందర్, బీరప్ప, కృష్ణ కుమార్, మహేందర్,తల్లోజ లక్ష్మణాచారి పాల్గొన్నారు.

బూటకపు హామీలతో మోసం..

ఆర్కేపురం: బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆర్కేపురం బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేశ్, మహే శ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురు కుంట్ల అరవిందశర్మ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా వాసవి కాలనీ ఆధ్మాత్మిక కేంద్రంలోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధిని ప్రసాదించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గోబెల్స్ సిగ్గుపడేలా కాంగ్రెస్ పార్టీ అబద్దాలను ప్రచారం చేస్తుందన్నారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, వీర మళ్ల రామ్‌నర్సింహగౌడ్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కొండ్ర శ్రీనివాస్, ఎం.ఏ.సాజీద్, సిద్ధగోని వెంకటేశ్‌గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, కంచర్ల శేఖర్, జగన్మోహన్‌రెడ్డి, బండారి మల్లేశ్ ముదిరాజ్, అనురాధ, నవీన్ ఉన్నారు.

బడంగ్‌పేటలో మహాత్మాగాంధీ చిత్ర పటానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి

కందుకూరు, దాసర్లపల్లిలో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్



కందుకూరు, బేగంపేట్‌లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, బాల్‌రాజ్, సామయ్య

రాహుల్.. గాంధీ అనే పదాన్ని తొలగించుకో..

నిరసన తెలుపుతున్న రెడ్కో మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి

మన్సూరాబాద్: అడ్డగోలు హామీలిస్తూ ప్రజలను వంచిస్తూ జాతిపిత పేరుకు అవ మానం కలిగిస్తున్న రాహుల్‌గాంధీ తన పేరు చివరన ఉన్న గాంధీ అనే పదాన్ని తొలగించు కోవాలని రెడ్కో మాజీ చైర్మన్ బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి అన్నా రు. సాధ్యం కానీ హామీలను ఇస్తూ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేయడాన్ని నిరసిస్తూ గురువారం నాగోల్ చౌరస్తాలోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ జాతిపిత పేరును కాంగ్రెస్ పార్టీ పాడు చేస్తుందని.. పేరు చివరలో గాంధీ పేరు పెట్టుకుని పూర్తిగా అబద్ధాలకే పరిమి తమై మహాత్ముడికి చెడ్డపేరు తెస్తుందన్నారు. ఎన్నికలకు ముందు సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిం దన్నారు. ఎన్నికల్లో 420 హామీలిచ్చి 420 రోజులు గడుస్తున్నప్పటికీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేక పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్న మైందన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు సతీశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

మలక్‌పేట, జనవరి 30: రోడ్డు ప్రమాదా లకు ప్రధాన కారణం రోడ్డు భద్రతా నియమా లను ఉల్లంఘించటమేనని ఈస్ట్‌జోన్ ఆర్టీఓ లెక్కల కిష్టయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఈస్ట్‌జోన్ ఆర్టీఏ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం మూసారాంబాగ్ ఆర్టీఏ కార్యాలయం నుంచి మూసారాంబాగ్ చౌరస్తా, అక్కడి నుంచి ఆర్టీఏ కార్యాలయం వరకు రోడ్డు భద్రతా నియమాలపై నిర్వహించిన హెల్మెట్ ర్యాలీని ఎంవీఐలు రమేశ్‌బాబు, నరేంద్రపాల్‌సింగ్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు వాహనచోదకులకు రోడ్డు భద్రతా నియమాలు, మోటార్ వెహికిల్ యాక్ట్ 1988, 2019లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ కిష్ట య్య మాట్లాడుతూ ప్రమాదకరంగా వాహ నాలు నడిపి విలువైన జీవితాలను కోల్పో వద్దని సూచించారు. ఎంవీఐలు రమేశ్‌బా బు,నరేంద్రపాల్ సింగ్, బలరాం, రాధిక, ఏఎంవీఐలు రజనీ, మధుసూదన్‌రెడ్డి, జాన్, అష్రఫ్‌ఖాన్, ఏఓలు ప్రవీణ్‌కుమార్, అం జుం, మధుకర్, ఆర్టీఓ కార్యాలయ సిబ్బంది వివిధ విమలాకుమారి, శైలజ, అరుణ్, శ్రీకాంత్, వినయ్, ఎంఏ కరీం, అరుణ, విజయ తదిత రులు పాల్గొన్నారు.

హెల్మెట్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంవీఐలు రమేశ్‌బాబు, నరేంద్రపాల్ సింగ్

రెండు పన్నుల విధానాన్ని రద్దు చేయండి

వనస్థలిపురం : తమ రిజిస్ట్రేషన్ల సమ స్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎంతో కృషి చేశారని 118 జీవో లబ్ధిదా రులు తెలిపారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్య క్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డితో కలిసి ఎమ్మె ల్యేను ఆయన నివాసంలో గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. వైదేహినగర నార్త్ కాలనీ అధ్యక్షుడు పోగుల రాంబాబు మాట్లా డుతూ ప్రస్తుతానికి ఆయా కాలనీల్లో ఇంటి ట్యాక్స్‌తోపాటు వెకెంట్ ల్యాండ్ ట్యాక్స్ కూడా వస్తుందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సమస్యపై జీహెచ్ఎంసీ ఉన్నతాధి కారులతో ఫోన్‌లో మాట్లాడారు.

మటన్ షాపులపై దాడులు

సైదాబాద్, జనవరి 30 : గాంధీజీ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలను ఉల్లం ఘించి తెరిచిన మాంసం దుకాణాలపై గురు వారం జీహెచ్ఎంసీ మలక్‌పేట సర్కిల్ వెట ర్నరీ అధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ వసీం ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. షాపులను తెరిచి వ్యాపారం కొనసాగి స్తున్న10 మటన్, బీఫ్ షాపులను మూసివే యించి సంబంధిత వ్యాపారులకు రూ. 10,500 లు జరిమానా విధించారు. మరో ఐదు షాపుల్లో అక్రమంగా మాంసం వ్యాపా రాలు కొనసాగిస్తున్న వారిని గుర్తించి జీహెచ్ ఎంసీ యాక్ట్ 1955 ప్రకారం విచారణ జరిపి ఐదు కేజీ మాంసం స్వాధీనపర్చుకున్నామని తెలిపారు.

సీసీ కెమెరాలు అందజేత

ఎల్బీనగర్, జనవరి 30: చైతన్యపురి డివిజన్ ఫణిగిరికాలనీ చౌరస్తాలో రాత్రి సమయంలో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నా యని ఫణిగిరి కాలనీవాసులు బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు శివప్రకాశ్‌కు విన్న వించగా సొంత నిధులతో సీసీ కెమెరాలను కొనుగోలు చేసి గురువారం కాలనీవాసు లకు అందజేశారు. ఫణిగిరికాలనీవాసులు దామోదర్‌రెడ్డి, సుధాకర్, వెంకటేశ్, రవి తేజ, ఆసిఫ్, మహేశ్, కుల్దీప్, నరేశ్, శ్రీని వాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు

కందుకూరు, జనవరి 30 : మండల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పోతుబండ నుంచి ముచ్చ ర్ల,ఊట్లపల్లి, పోచమ్మ తండా వరకు పీడ బ్ల్యూడీ రోడ్డు కోసం రూ. 2, 72కోట్లు , లేమూరు గ్రామం నుంచి తిమ్మాపూరు గ్రామం వరకు రూ. 1,60 కోట్లు మంజూ రైనట్లు తెలిపారు. మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మాజీ వైఎస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, కో ఆర్డినేటర్ ఎండీ అష్జల్ బేగ్, సత్యనారాయణ, గాదె కుమార్, బాబు, యాదయ్య పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు

సైదాబాద్, జనవరి 30 : జైళ్లశాఖలో సుదీర్ఘ కాలంగా పనిచేసిన శ్రీనివాస్ (కరీంన గర్ జిల్లా జైలు సూపరింటెండెంట్), సమ్మయ్య (డిప్యూటీ జైలర్‌గా జైళ్లశాఖ డీజీ ప్రధాన కార్యాలయం)లో పనిచేసి పదవీ విరమణ చేశారు. గురువారం తెలంగాణ జైళ్ల శాఖ డీజీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి జైళ్లశాఖ డీజీ సౌమ్య మిశ్రా ముఖ్య అతిథిగా హాజర య్యారు. పదవీ విరమణ చేసిన అధికారు లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

డీఈవో, ఎంఈవోలకు నోటీసులు

వనస్థలిపురం, జనవరి 30 : హస్తినాపురంలోని నవీన స్కూల్‌లో సరైన వసతులు, అనుమతులు లేవని పాఠశాలను పరిశీలించిన బాలల హక్కుల కమిషన్ సభ్యులు నోటీసులు జారీ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్, రంగారెడ్డి జిల్లా డీఈవో, సరూర్‌నగర్ ఎంఈవోలకు కూడా కమిషన్ నోటీసులు జారీ చేశారు. ఫిబ్రవరి 5వ తేదీన ఉదయం 11.30గంటలకు కమిషన్ కార్యాలయంలో హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

నిధులు కేటాయించాలని భిక్షాటన చేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణిఅంజన్

ఆర్కేపురం, జనవరి 30 : వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ విమర్శించారు. జీహెచ్ఎంసీ బడ్జెట్‌లో డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడంతో గురువారం సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట భిక్షాటన చేశారు.

పౌరహక్కుల అవగాహన సదస్సు

సైదాబాద్, జనవరి 30 : సైదాబాద్ సింగరేణికాలనీలోని కమ్యూ నిటీ హాల్‌లో గురువారం పౌరహక్కుల అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సదస్సుకు సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ, ఎస్ఐ నవీన్, ఆర్ఐ మహ్మద్ యూనస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్థానికుల ఇబ్బందులు తెలుసుకొని, వాటి పరి ష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉపాధి సిబ్బంది వేతనాలు చెల్లించాలి

కందుకూరు, జనవరి 30 : తమకు మూడు నెలల నుంచి వేత నాలు లేవని కుటుంబ పోషణ భారంగా మారిందని ఉపాధి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మండల పరిషత్ అభి వృద్ధి అధికారికి వినతి పత్రం అందజేసిన అనంతరం వారు మాట్లా డుతూ పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరారు. ఏపీఓ రవీంద ర్‌రెడ్డి, ఈఈ సుగుణ, టీఏలు రవికుమార్, బొక్క బాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు యాదయ్య,కార్యదర్శి బండ వెంకటేశ్, శ్రీని వాస్, యాదయ్య, గణేశ్ పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

కందుకూరు, జనవరి 30 : విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి సాధ మల్లారెడ్డి, ఎంఈవో నర్సింహులు అన్నారు. మండల కేంద్రంలో ఖేల్ భారత్‌లో భాగంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న మండల స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఏబీవీపీ సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్, విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాశ్, నగర అధ్యక్షుడు వెంకటేశ్, కార్యదర్శి భానుప్రసాద్, జ్యోతి ప్రసాద్,అమరేందర్, మానికుమార్, అభిరామ్ పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణాన్ని పూర్తి చేయండి

మీర్‌పేటలో క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జనవరి30: నూతనంగా నిర్మి స్తున్న క్రీడా ప్రాంగణాన్ని త్వరగా పూర్తి చేయించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ జ్ఞానేశ్వర్, డీఈ వెంకన్న, ఏఈ శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ ఎస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే సబితాఇంద్రా రెడ్డి క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.80ల క్షలతో వాకింగ్ ట్రాక్, క్రికెట్, కబడ్డీ, బాస్కెట్ బాల్, వాలీబాల్ కోర్టులను ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువాలని అధికారులకు సూచించారు. క్రీడా కారులను తీర్చిదిద్దడా నికి స్టేడియం ఎంతో ఉపయోగ పడుతుంద న్నారు. పనులు జాప్యం చేయకుండా త్వరగా పూర్తి చేయించాలన్నారు. నాణ్యత ప్రమాణా లను పాటించాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు గ్రౌండ్ ఎంతగానో ఉపయోగ పడుతుంద న్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడ లకు పెద్ద పీట వేసేదని గుర్తు చేశారు. క్రీడా కారులను ప్రోత్సహించే వారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తీగల విక్రంరెడ్డి, భూపాల్ రెడ్డి, దీప్‌లాల్ చౌహాన్, రాజు, అర్కల కామేశ్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి

గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మండల యూత్ అధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్

ఎల్బీనగర్, జనవరి 30: గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచిం చారు. గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా తన నివాసంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా మార్గంలో స్వాతం త్ర్యాన్ని సాధించిన మహనుభావుడు మహా త్మాగాంధీ అని గుర్తుచేశారు. ఈ కార్యక్ర మంలో గండి సన్నీ యాదవ్, కిరణ్, సోంటి చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, అనిత, కాసాని వేణుగోపాల్ గౌడ్, చాతిరి మధుసా గర్, కల్యాణ్ పాల్గొన్నారు.

కందుకూరులో...

కందుకూరు : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో హైదరా బాద్, శ్రీశైలం జాతీయ రహదారిపై మండల యూత్ అధ్యక్షుడు సొడపు వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. నేదునూరులో మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాక ర్‌రెడ్డి, కో ఆర్డినేటర్ ఎండీ అష్జల్ బేగ్ ఆధ్వ ర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో సురేశ్, నాగరాజు, సోమరాజు వెంకటేశ్, మ మేందర్, బాబు, మాజీ ఉప సర్పం చ్ గుం డ్ర సుధాకర్‌రెడ్డి, గాదె కుమార్, బొక్క రాజ శేఖర్‌రెడ్డి, ఎండీ అజీజ్, ప్రశాంత్‌కుమార్, జగదీశ్, శ్రీనివాస్ గౌడ్, నవీన్, ప్రశా ం త్ కుమార్, వెంకట్, సల్మాన్ పాల్గొన్నారు.

సైదాబాద్‌లో..

సైదాబాద్: జాతిపిత గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని సైదాబాద్ హౌసింగ్ బోర్డు కాలనీలోని గాంధీ పార్క్‌లో గురువారం గాంధీజీ విగ్రహానికి హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, సైదాబాద్ హౌసింగ్ బోర్డు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాల్లారెడ్డి, రఘునాథ్, కాలనీవాసులు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్, సైదాబాద్ హౌసింగ్ బోర్డు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాల్లారెడ్డి